# అనుమానం పెనుభూతం!

రచన :
''ప్రసాద్''

''శివ నేను బజారుకి వెళ్ళుతున్నా తలుపు వేసుకో'' మని రామం చెప్పి, బయట నిలబడిన కృష్ణ వాళ్ళతో కలిసి బయలుదేరాడు.

ఆ రోజు మంగళవారం. అదే మార్కెట్టు రోజు. ఆ రోజు అన్ని వస్తువులు యొకచోట పెట్టి అమ్ముతారు. మనకు యేది కావాలన్నా ఇక్కడ దొరుకుతుంది. అందుకని ఆడవాళ్ళు ముఖ్యంగా కొనుక్కొనేందుకు వస్తుంటారు.

అక్కడికి ఒకళ్ళేమిటి, పనియున్నవాళ్ళు, పని లేనివాళ్ళు అంతా చేరుతారు. వీళ్ళుకూడా సరాసరి అక్కడికి వచ్చేపోయే వాళ్ళను చూస్తు కుర్చున్నారు. వీళ్ళ పని యెవరు యెంతబాగా ముస్తాబయారా, చీరెలు ఎట్లా కట్టారు, ఆడవాళ్ళని వర్ణించుతు గడపడమె. ఇంతలో అటుగా పోతున్న ఒక అమ్మాయిని చూపించి కృష్ణ ''ఆ అమ్మాయి వాళ్ళు పంజాబువాళ్ళు, అమ్మాయి బాగుంది కాదు. పేంటు షర్టు చాలా అందంగా వుంది ఆ అమ్మాయికి'' అని అంటె ఇంకొకడు ''ఆ అమ్మాయి నిన్న చీర కట్టింది అప్పుడు పెద్దఅమ్మలా వుంది. ఇప్పుడు పేంటు వేస్తే కన్నెపిల్లలా వుంది కదా'' అని కమెంటు.

ఇంతలో రామం ''ఛీ పాపం అట్లా అనకూడదు. అదే మనవాళ్ళయితే మనకు బాధగా యుండదా'' అని వాపోయేవాడు. ఇక మంచి ఆడవాళ్ళు ఎక్కడ వుంటే అక్కడికి పని లేకపోయినా పోయి ఇది యెంత, అది యెంత అని, కాసేపు ఆ కొట్టువాడిని విసిగించి ఆడవాళ్ళు వెళ్ళిపోయేవరకు వాళ్ళ పక్కన నిలబడి, శరీరాలను కొద్దిగా ముట్టించుకొని అదే పరమానందంగా ఫీలు అవుతారు.

రామం, శివం రూము మెట్లు. ఇద్దరు యొకటే క్లాసు చదువుతున్నారు. శివ శాస్త్ర తెలిసిగలవాడు. అందుచేత మంచి మార్కులు వస్తుంటాయి. రామం శాస్త్ర మందమతి పరుడు, మార్కులు సరిసమానంగా వచ్చి పాసవుతాడు. రామం శాస్త్ర ఆస్తిపరుడు అవుటచేత డబ్బులు శాస్త్ర యెక్కువగానే ఖర్చుపెడుతాడు. ఇతనికి పెళ్ళి అయినది.

యెప్పుడయినా రెండు రోజులు శెలవులు వస్తే పెళ్ళాం దగ్గరికి వెళ్ళి రెండు రోజులకి ఇంకో రెండు రోజులు జతచేసి హాయిగా గడిపి వస్తాడు. పెళ్ళి అయినా ఇతనికి బజారులో యెవరైనా పోతే ''ఆ అమ్మాయి బాగుంది కదూ ఆ అమ్మాయి మరీ అందంగా వుంది'' అని అంటుంటాడు. ఇతడు బజారున పోయే అమ్మాయిలతో తన పెళ్ళాంని ఊహించుకొని సంతోషించుతాడు.

రామం తండ్రి పట్టుపట్టి ఇతనిచేత చదివించుతున్నాడు. ఇతనికి తండ్రి అంటే అసలే భయం. అందుచేత తన తండ్రి మాట ప్రకారం చదువు మొదలు పెట్టాడు కాని చదువుకి–పెళ్ళికి దగ్గర సంబంధం, ఒకటి ఉత్తరధృవం–మరొకటి దక్షిణ ధృవం. రెండూ ఎప్పుడూ ఆకర్షించుకోవు. అట్లాగే మనవాడు పెళ్ళి ధృవంమీద మొగ్గు చూపించుతు చదువుకి ''ఓనమః!'' చెప్పేసాడు.

కాని తండ్రి పట్టువదలవలన యెట్లాగో రెండు ముక్కలు ముక్కుమీద పెట్టుకొని వల్లించుతాడు. మొదటి సంవత్సరం యెట్లాగో గారడిచేసి గట్టు యెక్కాడు.

రెండవ సంవత్సరంలో మొదట్లోనే అతనికి యొక భయం పట్టుకుంది. ఎట్లా చదవాలి, క్లాసులో పాఠం అర్ధం కావడంలేదు. అమ్మాయిలని చూస్తే పెళ్ళాం జ్ఞాపకం వస్తుంది. పుస్తకం ముందు కూర్చుంటే నేను ఈ యేడాది తప్పుతానేమోనని అనుమానం. ఇట్లా మొదలయినది.

బజారులలో యెవరయినా పిల్లలు పోతే ఆ బాబు బాగున్నాడు కదా, వీడు బాగున్నాడు కదా అని అంటుంటాడు. సరే ఇక పత్రికలలో పిల్లల బొమ్మలు మంచివిగా వుంటే చాలు కత్తిరించటం పెళ్ళానికి పంపించుట, ఇంకా గర్భం ధరించినప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు యొకటియేమిటి ఏది కనిపిస్తే అది కత్తిరించి పెళ్ళానికి పంపవలసినదే! ఇక ఇది గమనించుతున్న కృష్ణ యుండబట్టలేక ఒకరోజు నిలవేసి అడిగే

సరికి అవును అని చెప్పేందుకు మొహమాట పడ్డాడు. ఇట్లా గడుస్తుంటే ఒకసారి వుండలేక "గురు నేను మా ఊరు వెళ్ళివస్తాను" అని చెప్పి వెళ్ళి మరల ఒక నెలకి వచ్చాడు. అప్పుడు అతనికి దిగులు, మరల ఇంటికి యెప్పుడు వెళ్తాం అని, పెళ్ళాం కళ్ళలో కనిపించింది. దానికితోడు ఒక కొత్త అనుమానంకూడ తీసుకొని వచ్చాడు.

ఇంతా విచారిస్తే గుండెపోటు. అది అతని వయస్సులో యెప్పుడునుంచి యుందో, కాలేజీలో ఒక టీచరు గుండెపోటు వచ్చేసరికి ఈయన బయటపెట్టాడు. "నాకు గుండెపోటు వస్తుందేమోనని, యెట్లా యేమి చెయ్యమంటావు" అని కనిపించిన వాళ్ళందరితో చెప్పేవాడు. ఇక ప్రాణస్నేహితుడయిన కృష్ణ పని సరేసరి. ఇక వుండబట్టలేక డాక్టరు కాడకి తీసుకొని వెళ్ళాడు. డాక్టరు అతనిని చూసి ఒక అరగంట నవ్వి "నీకు ఏమీలేదు, వూరికే అనుమానపడుతున్నావు. దీని గురించి నీవు ఎందుకు అనుకుంటున్నావు, మిగిలినవాటి గురించి ఎందుకు అనుకోవు?" అని ఎదురు ప్రశ్న వేశాడు. అతను దాని గుర్తులు చెప్పమని అడిగితే డాక్టరు, "నాకు అభ్యంతరంలేదు చెపుతాను కాని నీవు రేపు ఏది అయినా దాని వలనేనని భయపడి కంగారు అవుతావు" అని చెప్పి జాగ్రత్తగా చదువుకో, పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి అని అన్నాడు. అయినా కాని ఇంకా అనుమానం తీరలేదు. సరేనని కృష్ణ, రామం కలిసి చదువు మొదలు పెట్టారు ప్రస్తుతమునకు. కృష్ణ ఆ మాట ఈ మాట చెప్పి.

ఎట్లాగయినా ఆ అనుమానాన్ని కొద్దిగా తగ్గించాడు. కాని అసలు అనుమానం మొదలయినది. పరీక్షలు ఎట్లా వ్రాయాలి, ఇంతవరకు చదవలేదు. ఇంటికిపోతే ఇప్పుడు ఎందుకు వచ్చావు, నీ పెళ్ళాం యెక్కడికి పోదు పోయి చదువుకోమని కేకలు వేస్తారు. ఇక్కడ పుస్తకంలో పెళ్ళాం కనిపిస్తుంది. ఇంకా ఏమి చదువుతాడు. అసలు కోర్సు చాలా యున్నది. ఇంతవరకు మొదలుపెట్టలేదు. మొదలుపెట్టినా అప్పటికి పూర్తి అవుతుందని నమ్మకం లేదు. ఇన్ని చేసినా అసలు పాసవుతామని నమ్మకంలేదు. అన్నీ అనుమానాలే. ఏ పని చెయ్యబోయినా ముందు అనుమానంతో బయలుదేరతాడు. అట్లాగే అది అనుమానంగానే మారిపోతుంది. ఇతనిని చూస్తుంటే పోయిన సంవత్సరం పరీక్షలప్పుడు భయంవేసి తను మంచం పట్టాడు. ఆఖరికి ఒక నాటువైద్యుడి వద్ద జ్ఞాపకశక్తి మాత్రలు పుచ్చుకొన్నాక లేచి తిరిగాడు. తర్వాత పరీక్షలు వ్రాసాడు.

అట్లాగే ఇప్పుడు కూడా యేమైనా మందులు తీసుకుంటె బాగుంటుందేమోనని అనుమానం వచ్చింది. కాని ఈ అనుమానం అతనిని పూర్తిగా మార్చివేసింది. ఏదో మందమతిగా ఎప్పుడూ ఆలోచించుతూ యుంటాడు. ఎప్పుడూ తనలో తానే పాట పాడుకుంటూ తిరుగుతాడు. అందుకనే అన్నారు "అనుమానం పెనుభూతం" అని.

★

కె. పి. జి. వారి అపూర్వ కానుక!!

K.P.G BANIANS NO 289052 TRADE MARK K.P.G. KNITTING CO.

* రాజు ఇజిప్షిన్ * టిప్‌టాప్ ప్లైన్.
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రెన్
* గోల్డన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్ లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

తయారించువారు :

K. P. G. Knitting Co.

4/2, Harvey Road : : TIRUPUR-638602